17-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - గృహస్థ వ్యవహారములో ఉంటూ మీరు ఎటువంటి ట్రస్టీలుగా అవ్వాలంటే ఇక ఏ వస్తువు పైనా ఆసక్తి ఉండకూడదు, నాదంటూ ఏదీ లేదు, ఇటువంటి బికారులుగా అవ్వండి"

ప్రశ్న:- పిల్లలైన మీ పురుషార్థపు గమ్యము ఏమిటి?

జవాబు:- మీరు మరణిస్తే ప్రపంచమంతా మరణించినట్లే - ఇదే మీ గమ్యము. శరీరము పట్ల మమకారము తొలగిపోవాలి. మీరు ఎటువంటి బికారులుగా అవ్వాలంటే ఇక మీకు ఏదీ గుర్తు రాకూడదు. ఆత్మ అశరీరిగా అయిపోవాలి. ఇప్పుడిక నేను తిరిగి వెళ్ళాలి, అంతే. ఇటువంటి పురుషార్థం చేసేవారు బికారుల నుండి రాకుమారులుగా అవుతారు. పిల్లలైన మీరే ఫకీరుల నుండి అమీరులుగా, అమీరుల నుండి ఫకీరులుగా అవుతారు. మీరు ఎప్పుడైతే అమీరులుగా ఉంటారో, అప్పుడు పేదవారు ఒక్కరు కూడా ఉండరు.

ఓం శాంతి. ఆత్మ వింటుందా లేక శరీరం వింటుందా అని తండ్రి పిల్లలను అడుగుతారు. (ఆత్మ) ఆత్మ తప్పకుండా శరీరము ద్వారానే వింటుంది. పిల్లలు వ్రాయడం కూడా - ఫలానా ఆత్మ బాప్ దాదాను స్మృతి చేస్తుంది, ఫలానా ఆత్మ ఈ రోజు ఫలానా చోటికి వెళ్తుంది అని వ్రాస్తారు. నేను ఒక ఆత్మను అన్నది ఒక అలవాటుగా అయిపోతుంది ఎందుకంటే పిల్లలు ఆత్మాభిమానులుగా అవ్వాలి. ఎవరిని చూసినా, ఆత్మ మరియు శరీరము రెండూ ఉన్నాయి అన్నది మీకు తెలుసు, మరియు వీరిలో రెండు ఆత్మలున్నాయి. ఒకరినేమో ఆత్మ అని, ఇంకొకరిని పరమాత్మ అని అంటారు. నేను ఈ శరీరములో, ఎవరిలోనైతే ఇతని ఆత్మ కూడా ప్రవేశించి ఉంటుందో, అందులోకి ప్రవేశిస్తానని పరమాత్మ స్వయంగా చెప్తారు. శరీరము లేకుండానైతే ఆత్మ ఉండలేదు. ఇప్పుడు స్వయాన్ని ఆత్మగా భావించండి అని తండ్రి అంటారు. స్వయాన్ని ఆత్మగా భావించినట్లయితే తండ్రిని స్మృతి చేస్తారు మరియు పవిత్రంగా అయి శాంతిధామములోకి వెళ్తారు. అంతేకాక దైవీ గుణాలను కూడా ఎంతగా ధారణ చేసి ఇతరులచేత చేయిస్తారో, స్వదర్శన చక్రధారులుగా అయి ఇతరులను తయారుచేస్తారో అంతగా ఉన్నత పదవిని పొందుతారు. ఇందులో ఎవరైనా తికమకపడుతుంటే అడిగి తెలుసుకోవచ్చు. నేను ఒక ఆత్మను అన్నదైతే యథార్థము. ఎవరైతే బ్రాహ్మణులుగా అయ్యారో, తండ్రి ఆ పిల్లలకే చెప్తారు, ఇతరులకు చెప్పరు. పిల్లలే ప్రియమనిపిస్తారు. ప్రతి తండ్రికి తన పిల్లలు ప్రియమనిపిస్తారు. ఇతరులను బాహ్యంగా ప్రేమించినా కానీ బుద్ధిలో వీరు నా పిల్లలు కారు అన్నది ఉంటుంది. నేను పిల్లలతోనే మాట్లాడతాను ఎందుకంటే పిల్లలనే చదివించవలసి ఉంది. ఇకపోతే బయటివారిని చదివించడం మీ పని. కొందరైతే వెంటనే అర్థం చేసుకుంటారు, కొందరు కొద్దిగా అర్థం చేసుకొని వెళ్ళిపోతారు. మళ్ళీ ఎప్పుడైతే ఇక్కడ చాలా వృద్ధి జరుగుతోందని గమనిస్తారో అప్పుడు - ఇక్కడ ఏమి జరుగుతుందో చూద్దాము అని వస్తారు. తండ్రి ఆత్మలందరికీ లేక తన పిల్లలకు - నన్ను స్మృతి చేయండి అని చెప్తున్నారనే మీరు అర్థం చేయిస్తారు. సర్వాత్మలను పావనంగా తండ్రియే తయారుచేస్తారు. వారంటారు - నన్ను తప్ప ఇంకెవ్వరినీ స్మృతి చేయకండి. నన్ను అవ్యభిచారిగా స్మృతి చేసినట్లయితే మీ ఆత్మ పావనంగా అయిపోతుంది. పతిత-పావనుడిని నేనొక్కడినే. నా స్మృతి ద్వారానే ఆత్మ పావనంగా అవుతుంది, అందుకే - పిల్లలూ, నన్నొక్కడినే స్మృతి చేయండి అని అంటారు. తండ్రియే పతిత రాజ్యము నుండి పావన రాజ్యముగా తయారుచేస్తారు, విముక్తులుగా చేస్తారు. ఎక్కడికి తీసుకువెళ్తారు? శాంతిధామానికి మరియు సుఖధామానికి.

పావనంగా అవ్వడమే ముఖ్యమైన విషయము. 84 జన్మల చక్రాన్ని అర్థం చేయించడం కూడా సహజమే. చిత్రాలను చూడడంతోనే నిశ్చయం కుర్చుంటుంది, అందుకే బాబా ఎల్లప్పుడూ - మంచి ఆర్భాటంగా మ్యూజియంను తెరవండి అని చెప్తూ ఉంటారు. తద్వారా మనుష్యులకు ఆ ఆర్భాటం లాగుతుంది. ఎంతోమంది వస్తారు. మేము తండ్రి శ్రీమతముపై ఈ విధంగా అవుతున్నాము అని మీరంటారు. తండ్రి అంటారు, నన్నొక్కరినే స్మృతి చేయండి మరియు దైవీ గుణాలను ధారణ చేయండి. బ్యాడ్జి తప్పకుండా మీతోపాటు ఉండాలి. మనం బికారుల నుండి రాకుమారులుగా అవుతామని మీకు తెలుసు. మొదటైతే శ్రీకృష్ణునిగా అవుతారు కదా. ఎప్పటివరకైతే శ్రీకృష్ణునిగా అవ్వరో అప్పటివరకు శ్రీనారాయణునిగా అవ్వలేరు. చిన్న పిల్లవాడి నుండి ఎప్పుడైతే పెద్దగా అవుతారో, అప్పుడే నారాయణుడు అన్న పేరు లభిస్తుంది. ఈ బ్యాడ్జిలో రెండు చిత్రాలు ఉన్నాయి. మీరు ఈ విధంగా అవుతారు. ఇప్పుడు మీరందరూ బికారులుగా అయిపోయారు. ఈ బ్రహ్మాకుమార, కుమారీలు కూడా బికారులే, వీరి వద్ద ఏమీ లేదు. బికారి అనగా వారి వద్ద ఏమీ లేదు అని అర్థము. కొందరిని మనం బికారులు అని అనము. ఈ బాబా అయితే అందరికన్నా పెద్ద బికారి. ఇందులో

పూర్తిగా బికారులుగా అవ్వవలసి ఉంటుంది. గృహస్థ వ్యవహారములో ఉంటూ ఆసక్తిని తెంచవలసి ఉంటుంది. మీరు డ్రామానుసారముగా ఆసక్తిని తెంచారు. మాదంటూ ఏదైతే ఉందో దానినంతటినీ బాబాకు ఇచ్చేసాము అని నిశ్చయబుద్ధి కలవారికే తెలుసు. ఓ భగవంతుడా, మీరు ఏదైతే ఇచ్చారో అదంతా మీదే, మాది కాదు అని అంటూ ఉంటారు కూడా కదా. అది భక్తి మార్గము. ఆ సమయంలోనైతే బాబా దూరంగా ఉన్నారు. ఇప్పుడు బాబా చాలా దగ్గరగా ఉన్నారు. వారి ముందు వారికి చెందినవారిగా అవ్వవలసి ఉంటుంది.

మీరు బాబా అని అంటారు, బాబా శరీరాన్ని చూడకూడదు. బుద్ధి పైకి వెళ్ళిపోతుంది. ఇది అద్దెకు తీసుకున్న శరీరమే కానీ, మీ బుద్ధిలో, మేము శివబాబాతో మాట్లాడుతున్నాము అని ఉంటుంది. ఇది అద్దెకు తీసుకున్న రథము. ఇది వారిదేమీ కాదు. ఎంత పెద్ద ఆసామి ఉంటే అద్దె కూడా అంతే లభిస్తుందన్నది నిజం. ఇంటి యజమాని చూస్తారు, ఒకవేళ ఎవరైనా రాజు ఇంటిని అద్దెకు తీసుకుంటున్నారని గమనిస్తే, వేయికి బదులుగా నాలుగు వేలు చెప్తారు, ఎందుకంటే ఇతను ధనవంతుడు కదా అని భావిస్తారు. రాజులు ఎప్పుడూ ఎక్కువ తీసుకుంటున్నావు అని అనరు, అలా అనరు, వారికి డబ్బు మొదలైనవాటి పట్ల లెక్క ఉండదు. వారు స్వయం ఎవరితోనూ మాట్లాడరు, ప్రైవేట్ సెక్రటరీలే మాట్లాడుతారు. ఈ రోజుల్లోనైతే లంచం లేకుండా పని అవ్వదు. బాబా అయితే ఎంతో అనుభవజ్ఞులు. వాళ్ళు చాలా రాయల్ గా ఉంటారు. ఏదైనా వస్తువు నచ్చితే, ఇక వీరితో మాట్లాడి దానిని తీసుకురండి అని సెక్రటరీతో చెప్తారు. అలా వస్తువులను పరిచి ఉంచుతారు, మహారాజు, మహారాణి ఇరువురూ వస్తారు, ఏ వస్తువైతే నచ్చుతుందో దాని వైపు కేవలం కళ్ళతో సైగ చేస్తారు. సెక్రటరీ మాట్లాడి మధ్యలో తన భాగాన్ని తీసుకుంటాడు. కొందరు రాజులు తమతో పాటు డబ్బు తీసుకువస్తారు, వీరికి డబ్బులు ఇవ్వండని సెక్రటరీకి చెప్తారు. బాబా అయితే అందరి కనెక్షన్ లోకి వచ్చారు, వారి నడవడిక ఎలా-ఎలా ఉంటుంది అన్నది బాబాకు తెలుసు. ఏ విధముగా రాజుల వద్ద కోశాధికారి ఉంటారో, అలా ఇక్కడ కూడా శివబాబాకు కోశాధికారి ఉన్నారు. ఇతనైతే ట్రస్టీ. బాబాకు వీటిపై ఎటువంటి మోహమూ లేదు, ఇతను తన ధనముపైనే మోహాన్ని ఉంచుకోలేదు, సర్వస్వమూ శివబాబాకు ఇచ్చేసారు, ఇక శివబాబా యొక్క ధనముపై మోహము ఎలా ఉంచగలరు. ఇతను ట్రస్టీ. ఎవరి వద్దనైతే ధనము ఉంటుందో, వారిని ఈ రోజుల్లో ప్రభుత్వం ఎంతగా చెకింగ్ చేస్తూ ఉంటుంది. విదేశాల నుండి వస్తే చాలా బాగా చెకింగ్ చేస్తారు.

బికారులుగా ఏ విధముగా అవ్వాలి అనేది ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. మీకు ఏమీ గుర్తుకురాకూడదు. ఆత్మ అశరీరిగా అయిపోవాలి. ఈ శరీరాన్ని కూడా తమదిగా భావించకూడదు. మనదంటూ ఏదీ ఉండకూడదు. తండ్రి అర్థం చేయిస్తారు - స్వయాన్ని ఆత్మగా భావించండి, ఇప్పుడు ఇక మీరు తిరిగి వెళ్ళాలి. బికారులుగా ఎలా అవ్వవలసి ఉంటుందో మీకు తెలుసు. శరీరముపై కూడా మమకారము తొలగిపోవాలి. మీరు మరణిస్తే మీకు సంబంధించినంత వరకు ప్రపంచమంతా మరణించినట్లే. ఇది గమ్యము. బాబా నిజమే చెప్తున్నారని మీరు భావిస్తారు. ఇప్పుడు మనం తిరిగి వెళ్ళాలి. శివబాబాకు మీరు ఏదైతే ఇస్తారో, దానికి ప్రతిఫలము మరుసటి జన్మలో లభిస్తుంది, అందుకే ఇదంతా ఈశ్వరుడే ఇచ్చారు అని అంటారు. ఇంతకుముందు జన్మలో అటువంటి మంచి కర్మలు చేసారు కావున దాని ఫలము లభించింది. శివబాబా ఎవ్వరిదీ ఉంచుకోరు. గొప్ప-గొప్ప రాజులు, జమీందారులు మొదలైనవారు ఉంటే వారికి కానుకలు కూడా సమర్పించుకుంటారు. అప్పుడు కొందరు ఆ కానుకలను తీసుకుంటారు, కొందరు తీసుకోరు. అక్కడైతే మీరు ఎటువంటి దానపుణ్యాదులు చేయరు ఎందుకంటే అక్కడైతే అందరి వద్దా ధనము ఎంతో ఉంటుంది. దానం ఎవరికి చేస్తారు. పేదవారైతే అక్కడ ఉండరు. మీరే ఫకీరుల నుండి అమీరులుగా మరియు అమీరుల నుండి ఫకీరులుగా అవుతారు. ఇతనికి ఆరోగ్యాన్ని ప్రసాదించండి, కృప చూపించండి, ఇది చేయండి, అది చేయండి అని అంటారు కదా. ఇంతకుముందు ప్రారంభములో కూడా శివబాబా నుండే అడిగేవారు. ఆ తర్వాత వ్యభిచారులుగా అయిపోయారు కావున అందరి ముందుకూ వెళ్తూ ఉంటారు, మా జోలెను నింపండి అని అంటూ ఉంటారు. ఎంత రాతిబుద్ధి కలవారిగా ఉన్నారు. రాతిబుద్ధి నుండి పారసబుద్ధి కలవారిగా తయారుచేస్తారని కూడా అంటారు. కావున పిల్లలైన మీకు ఎంతో సంతోషము ఉండాలి. అతీంద్రియ సుఖము గురించి అడగాలనుకుంటే గోపీ వల్లభుని గోప-గోపికలను అడగండి అన్న గాయనము కూడా ఉంది. ఎవరికైనా చాలా లాభం కలిగితే, వారికి ఎంతో సంతోషము కలుగుతుంది. కావున పిల్లలైన మీకు కూడా ఎంతో సంతోషము ఉండాలి. మీకు 100 శాతం సంతోషము ఉండేది, ఆ తరువాత అది తగ్గిపోతూ వచ్చింది, ఇప్పుడైతే ఏమాత్రమూ లేదు. మొదట అనంతమైన రాజ్యాధికారము ఉండేది. ఆ తర్వాత హద్దులోని రాజ్యము అల్పకాలికముగా ఉంటుంది. ఇప్పుడు బిర్లా వద్ద ఎంత అపారమైన ఆస్తి ఉంది. మందిరాలను నిర్మిస్తారు కానీ, దానివల్ల ఏమీ లభించదు. పేదవారికి ఏమైనా ఇస్తున్నారా. మందిరాలను తయారుచేసారు, అక్కడికి వచ్చి మనుష్యులు నమస్కరిస్తారు. ఒకవేళ పేదవారికి దానం ఇచ్చినట్లయితే అందుకు

ప్రతిఫలం లభించగలదు. ధర్మశాలలు నిర్మిస్తే ఎంతోమంది మనుష్యులు వెళ్ళి అక్కడ విశ్రాంతి తీసుకుంటారు కావున మరుసటి జన్మలో అల్పకాలికముగా సుఖము లభిస్తుంది. ఎవరైనా హాస్పిటల్ నిర్మించినా అల్పకాలికముగా ఒక్క జన్మ కొరకు సుఖము లభిస్తుంది. అనంతమైన తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. ఈ పురుషోత్తమ సంగమయుగానికి ఎంతో మహిమ ఉంది. మీరు ఎవరైతే పురుషోత్తములుగా అవుతారో, మీకు కూడా ఎంతో మహిమ ఉంది. బ్రాహ్మణులైన మిమ్మల్నే భగవంతుడు వచ్చి చదివిస్తారు, వారే జ్ఞానసాగరుడు, ఈ మొత్తం మనుష్య సృష్టి రూపీ వృక్షానికి బీజరూపుడు. మొత్తం డ్రామా యొక్క ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు. మీకు ఏమి చదివిస్తున్నారని మిమ్మల్ని అడుగుతారు. మీరు చెప్పండి - గీతలో, నేను మిమ్మల్ని రాజులకే రాజులుగా చేస్తాను అని భగవానువాచ ఉంది కదా, మీరు అది మర్చిపోయారా! దీని అర్థాన్ని మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు. పతిత రాజులు పావన రాజుల పూజను చేస్తారు, అందుకే తండ్రి అంటారు, మిమ్మల్ని రాజులకే రాజులుగా చేస్తాను. ఈ లక్ష్మీ-నారాయణులు స్వర్గానికి యజమానులుగా ఉండేవారు కదా. స్వర్గములోని దేవతలకు ద్వాపర-కలియుగాలలో అందరూ నమస్కరిస్తారు, పూజిస్తారు. ఈ విషయాలను ఇప్పుడే మీరు అర్థం చేసుకుంటారు. భక్తులు ఏమీ అర్థం చేసుకోరు. వారు కేవలం శాస్త్రాల కథలను చదువుతూ, వింటూ ఉంటారు. మీరు ఏ గీతనైతే అర్ధకల్పం నుండి చదువుతూ, వింటూ వచ్చారో, దాని ద్వారా ఏమైనా ప్రాప్తి కలిగిందా? దాని వల్ల కడుపైతే ఏమీ నిండలేదు. ఇప్పుడు మీ కడుపు నిండుతోంది. ఈ పాత్ర ఒకేసారి జరుగుతుందని మీకు తెలుసు. నేను ఈ తనువులోకి ప్రవేశిస్తాను అని స్వయంగా భగవంతుడే చెప్తున్నారు. తండ్రి వీరి ద్వారా చెప్తున్నారంటే తప్పకుండా ప్రవేశిస్తారు. పై నుండి ఏమైనా డైరెక్షన్ ఇస్తారా! నేను సమ్ముఖముగా వస్తాను అని వారంటారు. ఇప్పుడు మీరు వింటున్నారు. ఈ బ్రహ్మకు కూడా ఇంతకుముందు ఏమీ తెలియదు. ఇప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. గంగ నీరు ఏమీ పావనంగా చేయదు, ఇది జ్ఞానం యొక్క విషయం. తండ్రి సమ్ముఖంగా కూర్చున్నారని మీకు తెలుసు, మీ బుద్ధి ఇప్పుడు పైకి వెళ్ళదు, ఇది వారి రథము, వీరిని బాబా బూట్ అని, భరిణి అని కూడా అంటారు. ఈ భరిణిలో ఆ వజ్రము ఉంది. ఇది ఎంత ఫస్ట్ క్లాస్ వస్తువు. వీరినైతే బంగారు భరిణిలో పెట్టాలి. స్వర్ణయుగపు భరిణిని తయారుచేస్తారు. చాకలివాడు బట్టలు బాది ఉతికినప్పుడు మురికి వదులుతుంది అని బాబా అంటారు కదా. దీనిని గారడి మంత్రం అని అంటారు. గారడి మంత్రంతో క్షణములో జీవన్ముక్తి లభిస్తుంది, అందుకే వారిని ఇంద్రజాలికుడు అని కూడా అంటారు. నేను ఈ విధముగా అవుతానని క్షణములో నిశ్చయం కలుగుతుంది. ఈ విషయాలను ఇప్పుడు మీరు ప్రాక్టికల్ గా వింటారు. పూర్వము ఎప్పుడైతే సత్యనారాయణుని కథను వినేవారో, అప్పుడు ఈ విధంగా భావించేవారా. ఆ సమయంలో కథను వినేటప్పుడు విదేశాలు, స్టీమర్లు మొదలైనవి గుర్తుంటాయి. సత్యనారాయణుని కథను విని యాత్రలకు వెళ్ళేవారు. వారు మళ్ళీ తిరిగి వచ్చేవారు. కానీ తండ్రి అంటారు, మీరు ఈ ఛీ-ఛీ ప్రపంచంలోకి తిరిగి వచ్చేది లేదు. భారత్ అమరలోకముగా, స్వర్గముగా, దేవీ-దేవతల రాజ్యముగా ఉండేది. ఈ లక్ష్మీ-నారాయణులు విశ్వానికి యజమానులు కదా. వీరి రాజ్యములో పవిత్రత, సుఖ-శాంతులు ఉండేవి. ప్రపంచము కూడా విశ్వములో శాంతి కావాలని, అందరూ కలిసి ఒక్కటిగా అయిపోవాలని కోరుకుంటుంది. ఇప్పుడు ఈ ధర్మాలన్నీ కలిసి ఒక్కటిగా ఎలా అవుతాయి! ప్రతి ఒక్కరి ధర్మమూ వేరు, రూపు-రేఖలు వేర్వేరు, అన్నీ ఒక్కటిగా ఎలా అవుతాయి! అది శాంతిధామము మరియు సుఖధామము. అక్కడ ఒకే ధర్మము, ఒకే రాజ్యము ఉంటాయి, గొడవలు జరగటానికి వేరే ధర్మమంటూ ఏదీ లేదు. అక్కడ విశ్వములో శాంతి ఉంది అని అనడం జరుగుతుంది. ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని తండ్రి చదివిస్తున్నారు. పిల్లలందరూ ఒకే విధముగా చదవరని కూడా తెలుసు. నంబరువారుగానైతే తప్పకుండా ఉంటారు. ఇక్కడ కూడా రాజధాని స్థాపన అవుతోంది. పిల్లలను ఎంత వివేకవంతులుగా తయారుచేయడం జరుగుతుంది.

ఇది ఈశ్వరీయ యూనివర్శిటీ. భక్తులు ఇది అర్థం చేసుకోరు. భగవానువాచ అని అనేక సార్లు విన్నారు కూడా ఎందుకంటే గీతయే భారతవాసుల ధర్మశాస్త్రము. గీతకైతే అపారమైన మహిమ ఉంది. సర్వశాస్త్రమయి శిరోమణి భగవద్గీత. శిరోమణి అనగా శ్రేష్ఠాతి శ్రేష్ఠమైనది. పతిత-పావనుడు, సద్గతిదాత ఒక్క భగవంతుడే, వారు ఆత్మలందరికీ తండ్రి. భారతవాసులు అర్థాన్ని అర్థం చేసుకోరు. అర్థం చేసుకోకుండానే అందరూ భాయి-భాయి అని అనేస్తారు. మనమందరము భాయి-భాయి అని ఇప్పుడు తండ్రి మీకు అర్థం చేయించారు. మనం శాంతిధామ నివాసులము. ఇక్కడ పాత్రను అభినయిస్తూ, అభినయిస్తూ మనం తండ్రిని కూడా మర్చిపోతాము, అలాగే ఇంటిని కూడా మర్చిపోతాము. ఏ తండ్రి అయితే భారత్ కు మొత్తం విశ్వరాజ్యాన్ని ఇస్తారో, వారిని అందరూ మర్చిపోతారు. ఈ రహస్యాలన్నింటినీ తండ్రియే అర్థం చేయిస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అతీంద్రియ సుఖము యొక్క అనుభవాన్ని చేసేందుకు ఏమని గుర్తుండాలంటే - ఇదే పురుషోత్తమ సంగమయుగము, ఇప్పుడు భగవంతుడు మనల్ని చదివిస్తున్నారు, దీని ద్వారా మనము రాజులకే రాజులుగా అవుతాము. ఇప్పుడే మనకు డ్రామా ఆదిమధ్యాంతాల జ్ఞానము ఉంది.

2. ఇప్పుడిక తిరిగి ఇంటికి వెళ్ళాలి, అందుకే ఈ శరీరం నుండి కూడా పూర్తి బికారులుగా అవ్వాలి. దీనిని మరచి స్వయాన్ని అశరీరి ఆత్మగా భావించాలి.

వరదానము:- సదా సంతుష్టంగా ఉంటూ తమ దృష్టి, వృత్తి, కృతుల ద్వారా సంతుష్టత యొక్క అనుభూతిని చేయించే సంతుష్టమణి భవ

ఎవరైతే సదా సంతుష్టతా విశేషత ద్వారా స్వయము కూడా సంతుష్టంగా ఉంటారో మరియు తమ దృష్టి, వృత్తి, కృతుల ద్వారా ఇతరులకు కూడా సంతుష్టతా అనుభూతిని చేయిస్తారో, వారే బ్రాహ్మణ కులములోని విశేష ఆత్మలు. ఎవరైతే సదా సంకల్పాలు, మాటలు, సంగఠన యొక్క సంబంధ-సంపర్కము మరియు కర్మలలో బాప్ దాదా ద్వారా తమపై సంతుష్టత అనే బంగారు పుష్పాల వర్షాన్ని అనుభవము చేస్తారో, వారే సంతుష్టమణులు. అటువంటి సంతుష్టమణులే బాప్ దాదా మెడలో మాలగా అవుతారు, రాజ్యాధికారులుగా అవుతారు మరియు భక్తుల స్మరణ మాలగా అవుతారు.

స్లోగన్:- నెగెటివ్ మరియు వేస్ట్ (వ్యర్థము) ను సమాప్తము చేసి శ్రమ నుండి ముక్తులుగా అవ్వండి.